# Indian Institute of Management and Commerce

(RE-ACCREDITED BY NAAC WITH A+ GRADE)

NSS (Unit 1 & Unit 2) & NCC

Vasavi Club , Hyderabad

# "BLOOD DONATION CAMP"

GIVE BLOOD SAVE LIFE

Dt: 13-09-2023 An ISO 9001 : 2015 Certified College Dt: 13-09-2023

## సాక్షి

### మెగా రక్తదాన శిబిరం



ఖైరతాబాద్: ఐఐఎంసీ కళాశాల, ఎన్ఎస్ఎస్, వాసవి క్లబ్ సంయుక్తంగా బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివర్ మెడిసిన్ డాక్టర్లు శశిధర్, దీపక్ నేతృత్వంలో కళాశాల విద్యార్థులు, కుటుంబ సభ్యుల నుంచి 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తెలిపారు. ఇప్పటివరకు 51 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదాన ప్రాధాన్యతను గుర్తించి ఆపదలో ఉన్న వారికి ఆదుకునేందుకే మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఉప్పల వరకుమార్ గుప్తా, సభ్యులతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సత్యనారాయణ, రామకృష్ణ, ప్రాజెక్ట్ చైర్మన్ కె.ప్రవీణ్‌కుమార్, జగదీశ్వర్, వలంటీర్లు పాల్గొన్నారు.

14/09/2023 | Hyderabad(Khairtabad) | Page : 9
Source : https://epaper.sakshi.com/



రక్తదానం: లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాలతో పాటు వాసవి క్లబ్ సంయుక్తాధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను స్వయంగా 51 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ద్వారా 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పల వరకుమార్, గుప్త, సభ్యులు, రక్తదాన ప్రాజెక్టు చైర్మన్ కె. ప్రవీణ్ కుమార్, జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సత్యనారాయణ, రామకృష్ణ, ఎన్‌సీసీ వలంటీర్లు పాల్గొన్నారు. – ఖైరతాబాద్, సెప్టెంబర్ 13:

ఈనాడు
epaper.eenadu.net

## ఐఐఎంసీలో మెగా రక్తదానం

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాలలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాలు, వాసవీ క్లబ్ సంయుక్తంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి. ఉదయం ప్రిన్సిపల్ కూర రఘువీర్ శిబిరాన్ని ప్రారంభించారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ వైద్యులు డా. శశిధర్, దీపక్, టెక్నీషియన్లు మొత్తం 83 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వరకుమార్ గుప్త, క్లబ్ సభ్యులు, రక్తదాన ప్రాజెక్టు చైర్మన్ కె.ప్రవీణ్ కుమార్, ప్రతినిధి జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు సత్యనారాయణ, రామకృష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ వసంత్ కుమార్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థి కౌన్సిల్ సభ్యులు నిర్వహణలో సహకరించారు.

Date : 14/09/2023 EditionName :
TELANGANA( HYDERABAD )
PageNo : 07

www.andhrajyothy.com ఆంధ్రజ్యోతి

## ఐఐఎంసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 14(ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో పెద్ద ఎత్తున విద్యార్థులు రక్తదానం చేశారు. లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ వైద్యులు పాల్గొని రక్తాన్ని సేకరించారు. మొత్తం 83 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. శిబిరాన్ని ఐఐఎంసీ ప్రిన్సిపల్ కూర రఘువీర్ ప్రారంభించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వరకుమార్, రక్తదాన ప్రాజెక్టు చైర్మన్ కె.ప్రవీణ్‌కుమార్, జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సత్యనారాయణ, రామకృష్ణ, ఎన్‌సీసీ అధికారి వసంత్‌కుమార్ పాల్గొన్నారు.